RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 12 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 09


2లో

# ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను తిలకించిన వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకె

## జనానికి మంచి జరగాలంటే
# చంద్రబాబు సిఎం కావాల్సిందే
- కందుల వసంతమ్మ


2లో

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వారి సతీమణి కందుల వసంతమ్మ,పోల్ మానేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి మార్కాపురం పట్టణంలోని 35 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతమ్మ మాట్లాడుతూ జనానికి మంచి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని స్పష్టం చేశారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో మరోసారి మోసపోకుండా,టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు.

## రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి
### - వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా





అగ్ని న్యూస్, కంభం: వైద్యులు, రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆకాంక్షించారు. గురువారం కంభం ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశం లో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే వైద్యశాలలో రోగులకు అందుతున్న సౌకర్యాలు,ల్యాబ్, ఇతర పరీక్షలు, తదితరాల సౌకర్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా వైద్యశాల వైద్య బృందం సభ్యులు, సిబ్బంది ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో అభివృద్ధి కమిటీ సభ్యులు, వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు - డీఎస్పీ వీరరాఘవరెడ్డి




అగ్ని న్యూస్,మార్కాపురం: సంక్రాంతి పండుగ సందర్భంగా మార్కాపురం సబ్ డివిజన్ వ్యాప్తంగా ఎవరైనా కోడిపందేలు, పేకాట, తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మార్కాపురం డిఎస్పీ జి. వీర రాఘవరెడ్డి హెచ్చరించారు. గురువారం డిఎస్పీ వీరరాఘవ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే పేకాట, కోడి పందేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే స్థావరాలను గుర్తించామన్నారు. ఆ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఉంటుందన్నారు. సబ్ డివిజన్ వ్యాప్తంగా గతంలో కోడి పందాలు, జూదం వంటి వాటిలో పాల్గొన్న వారిని గుర్తించిప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేసి మరలా కోడి పందేలు ఇతర అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకుండా కఠిన చర్యలు 2లో

## వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకె ని కలిసిన వైపాలెం ఇన్చార్జి చంద్రశేఖర్



అగ్ని న్యూస్, మార్కాపురం: యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాడిపత్రి చంద్రశేఖర్ గురువారం ఉదయం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ని మార్కాపురం లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందచేసి ఆశీస్సులు కోరారు. అనంతరం వారిరువురూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

## నాగులవరంలో వికసిత భారత సంకల్ప యాత్ర



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో వికసిత భారత సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు వంజునాథ్ రెడ్డి, మండల విస్తరణ అధికారి ఎంవీ రామ్ మోహన్ రెడ్డి,మండల విద్యా అధికారి రాందాస్ నాయక్ , ఏ ఈ హౌసింగ్ , వ్యవసాయ ఏడి రమాదేవి, పి పె చ్ సి సి హెచ్ ఓ జయ భారతి, గ్రామ సర్పంచ్ ఓర్సు వీర బాబు,గ్రామ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశర్లు, ఇతర ఉపాధ్యాయులు,సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, గ్రామప్రజలు పాల్గొని సంకల్పం తీసుకున్నారు.

## ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



అగ్ని న్యూస్,మార్కాపురం:మండలంలోని వేములకోటలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు.మండల టీంలలో భాగంగా క్రికెట్ పోటీలలో ప్లేయర్స్, పిఈటి లక్ష్మీనారాయణ, వేములకోట పంచాయతీ కార్యదర్శినారాయణ రెడ్డి, పర్యవేక్షణలో మండల పరిషత్ సిబ్బంది రమణారెడ్డి, శ్రీనివాస్, కార్యదర్శులు బాలకృష్ణ అమర్ తదితరులు పాల్గొన్నారు.క్రీడాకారులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు.

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో :**

## ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను తిలకించిన వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకె

అగ్ని న్యూస్, దర్శి: దర్శి లో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లు,జంకె వెంకట రెడ్డిని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎడ్ల బలప్రదర్శన పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమన్నారు. కొద్ది సేపు ప్రదర్శన తిలకించి సంతోషం వ్యక్తం చేశారు.

## జనానికి మంచి జరగాలంటే చంద్రబాబు సిఎం కావాల్సిందే

కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి, యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు మర్రి ఝాన్సీ రాణి, సునీత , 35 వార్డ్ తెలుగు మహిళలు, పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు - డీఎస్పీ వీరరాఘవరెడ్డి

తీసుకుంటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని, పేకాట, కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొంటే వారిని ఉపేక్షించేది లేదన్నారు. బైండోవర్ మీరి ప్రవర్తించిన వారిని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి చట్టపరంగా శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు.







## ఎరిక్షన్ బాబుకు
# సైకిల్ .. డైరీ బహుకరణ



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసులు రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మాబు, కాశయ్య, షేక్ కాసిం ఎర్రగొండపాలెంలో టిడిపి జెండా ఎగరాలని , గూడూరి ఎరిక్షన్ బాబు ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆకాంక్షిస్తూ షిరిడి కి వెళ్లిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రచారానికి ఉపయోగపడే సైకిల్ ని బహుమతిగా ఇచ్చారు.షిరిడిలో గూడూరి ఎరిక్షన్ బాబు గెలుపు కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించామని గొట్టం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# దర్శి వైకాపా ఇన్చార్జి గా శివప్రసాద్ రెడ్డి

అగ్ని న్యూస్, దర్శి: దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ని అధిష్టానం నియమించింది. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసిన జాబితాలో దర్శి నియోజకవర్గం నుంచి బూచేపల్లి పేరు ఖరారైంది. జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, ఒంగోలు వంటి ప్రదేశాలకు ఇంకా ఇన్చార్జిలను నియమించలేదు. బూచేపల్లి గతంలో దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేశారు. ప్రస్తుతం ఈయన తల్లి వెంకాయమ్మ ప్రకాశం జిల్లా జడ్పీ చైర్మన్గా ఉన్నారు.శివ పేరు గత కొంత కాలంగా నానుతూనే ఉంది. ఎట్టకేలకు ఆయన పేరు ఖరారు చేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మరి సిట్టింగ్ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని ఆయన అనుచరులు వేచిచూస్తున్నారు.

# అంగన్వాడీల సమ్మెకు మద్దతు పలికిన ఎమ్మార్పీఎస్



అగ్ని న్యూస్,కంభం: తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె గురువారం 31వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి వేతనాలు పెంచాలని అన్నారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ, ఎమ్మార్పీఎస్ నాయకులు, పలు సంఘాలు నాయకులు, మద్దతు తెలిపారు.

# 16 నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్



అగ్ని న్యూస్, కంభం: సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఈనెల 16 నుండి 19 వరకు పెన్ డౌన్, మౌస్ డౌన్ చేయనున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారికి, పలు ఉపాధ్యాయ సంఘాలకు నోటీసు పత్రాలను అందజేస్తూ వారి మద్దతును కోరారు. తమ న్యాయమైన కోరికలు తీర్చని పక్షంలో ఈనెల 20నుండి నిరవధిక సమ్మెలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. వారికి మద్దతుగా కంభం మండల ఏపీటీఎఫ్, యూటిఎఫ్, ఎస్టియు మరియు టి ఎన్ యు తదితర ఉపాధ్యాయ సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి, సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది న్యాయమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మాల మహానాడు పట్టణ అధ్యక్షులుగా నాగేశ్వరరావు



అగ్ని న్యూస్,మార్కాపురం: మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ గుర్రం రామారావు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి నందం శేఖర్ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కాపురం పట్టణ నూతన అధ్యక్షులుగా బాసిమాల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల అధ్యక్షులు లింగాల రామయ్య,ధార రంగయ్య, కూకట్పల్లి అచ్యుతరావు, లంక జీవరాజు, కూకట్లపల్లి అబ్బున, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా ఇన్చార్జి చంద్రశేఖర్ ని కలిసిన దోర్నాల ఎంపీపీ



అగ్ని న్యూస్, మార్కాపురం:దోర్నాల ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్ లు గురువారం యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాడిపత్రి చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కాపురం లో చంద్రశేఖర్ ని కలిసి పుష్పగుచ్చం అందచేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి పార్టీని విజయపథంలో నడిపిస్తామని ఎంపీపీ దంపతులు,చంద్రశేఖర్ కు హామీఇచ్చారు. చంద్రశేఖర్ ని కలిసిన వారిలో దోర్నాల నాయకులు ఒంటేరు రమణ తదితరులు ఉన్నారు.





## కోడిపందాలపై కఠిన ఆంక్షలు

- బీ ఎస్ఐ రాజేష్

అగ్ని న్యూస్, కంభం: సంక్రాంతి రోజులలో సాంప్రదాయ క్రీడలు అనే పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని కంభం ఎస్ఐ పులి రాజేష్ మండల ప్రజలను హెచ్చరించారు.కోడిపందాలు,పేకాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జూదం అనే వ్యసనం ప్రజల యొక్క జీవితాలను నాశనం చేస్తుంది అని, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించమని అన్నారు.కోడి పందాలు, కోడి కత్తులు తయారీదారులు పేకాట,నిర్వాహకుల పై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మండలంలో పండుగ ముగింపు వరకు గట్టి నిఘా ఉంచడం జరుగుతుందని మండల ప్రజలు ఎవ్వరూ ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పకుండా సంతోషంగా మీ మీ కుటుంబాలతో పండుగ జరుపుకోవాలని హెచ్చరించారు.

## పశు భీమా పథకాన్ని పునరుద్ధరించాలి

- తోట తిరుపతిరావు







అగ్ని న్యూస్, వినుకొండ: గొర్రెలపై కుక్కలు దాడి చేయడంతో వినుకొండ నియోజకవర్గం నూజండ్ల మండల కేంద్రంలోని కుమ్మవారిపాలెం రోడ్డు లో మర్రి గంగయ్య కు చెందిన సుమారు మూడు లక్షల విలువైన 26 గొర్రెలు మృతి చెందాయి. ఈ సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ కొష్టం లో ఉన్న గొర్రెల పై కుక్కలు దాడి చేసి చంపేశాయని ఇదిచాలా దారుణమైన సంఘటన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పశు భీమా పథకం ఆపివేసినందున చనిపోయిన జీవాలకు నష్టపరిహారం వచ్చే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో అనేకం జరుగుతున్నాయని, పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పశు బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, కుక్కల నియంత్రణకు పంచాయతీల ద్వారా చర్యలు వెంటనే తీసుకుని మూగ జీవాలను కాపాడాలని, చనిపోయిన ప్రతి జీ వానికి పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, బ్యాంకుల ద్వారా ఆర్థిక సహకారం అందించి పెంపకం దారులను ఆదుకోవాలని కమిటీ తరఫున డిమాండ్ చేశారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పాఠశాల కార్యక్రమాలు శారీరక, మానసిక వికాస అభివృద్ధికి దోహదపడతాయి





అగ్ని న్యూస్,మార్కాపురం: కేవలం చదువే కాకుండా రకరకాల కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఉల్లాసం కలుగుతుందని అది వారి మానసిక వికాసం అభివృద్ధి జరగడానికి దోహదం చేస్తుందని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బాలానందం కార్యక్రమం గణిత ఉపాధ్యాయులు కాళం రాజు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన విద్యార్థులచే అనేక అంశాలు మిళితంగా నిర్వహించడం ఎంతో సంతోషకరం ఉందని ఆయన పేర్కొన్నారు.స్థానిక మార్కాపురం రేడియో స్టేషన్ లో ఈకార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం రేడియో స్టేషన్ డైరెక్టర్ ప్రశాంత్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరచి అనేక రకాల అంశాలు చక్కగా వినిపించారని వారిని ప్రోత్సహించిన వేణుగోపాల్ ను అభినందించారు. ఈ బాలానందం కార్యక్రమం ఫిబ్రవరి 4 ఆదివారం ఉదయం 9.30 నిమిషాలకు మార్కాపురం రేడియో కేంద్రం ద్వారా ప్రసారం అవుతుందని తెలియజేసారు. వేణుగోపాల్ యాంకరింగ్ లో 10 వ తరగతి విద్యార్థి రంగశివ నాయుడు బాలలం మేం బాలలం అనే స్వీయ రచన బాలగేయం ని, కష్టపడి పనిచేస్తే చక్కటి ఫలితాలు పొందవచ్చనే స్ఫూర్తివంతమైన కథ మన మంచికే ని వినిపించారు. 8వ తరగతి విద్యార్థి దూదేకుల నసీం మేలిమలుపు కవిత వినిపించగా గురువు గొప్పదనాన్ని కీర్తిస్తూ కనిగిరి.శ్రీనివాసులు స్వీయ రచన గురువే నేస్తం కవిత ఆలపించాడు. మహమ్మద్ రసూల్ దేశ భక్తి కథను వినిపించగా, మన మార్కాపురం విశేషాలను 10వ తరగతి చదివే సంగతి హర్ష వర్ధన్ వినిపించాడు.9 వ తరగతి విద్యార్థి పఠాన్ అజ్మీర్ ఖాన్ అత్యాశ అనే కథను, చక్కటి పాటను ఆలపించారు. 8వ తరగతి విద్యార్థి జయ ప్రకాష్ పద్యాలు ఆలపించగా, 10 వ తరగతి విద్యార్థి తెలుగు వారి కలల పండుగ మూడు రోజుల సంక్రాంతి విశేషాలను వివరంగా వివరించారు.నీళ్ల బాటిల్ నీళ్లు ఎంత ప్రమాదకరమో తెలియజేస్తూ 10 వ తరగతి విద్యార్థి వెన్న అవినాష్ రెడ్డి సైన్స్ సంగతులు తెలియజేయగా, చివరగా10 వ తరగతి విద్యార్థి నాగ సందీప్ గౌడ్ జాతీయ యువ జన దినోత్సవం సందర్భంగా యుగ పురుషుడు వివేకానందుడి గురించి ఎన్నో చక్కటి విశేషాలను వివరించాడు. రేడియో స్టేషన్ నిర్వాహకులు ప్రశాంత్ కిరణ్ ఆధ్వర్యంలో ఆదినారాయణ నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఆంజనేయులు, రంగాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.


